www.samasamajam.in

# సమ సమాజం

తెలుగు దిన పత్రిక

తెలంగాణ | ఆది వారం, 17 జూలై 2022 | ఎడిటర్ : గోనుకొండ పృధ్విరాజు | సంపుటి - 07, సంచిక-104 | పేజీలు - 4 వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

# నేడు సికింద్రాబాద్ బోనాలు

## భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు



**హైదరాబాద్, జూలై 16 (సమ సమాజం):** లష్కర్ బోనాల జాతరకు సర్వం సిద్ధమైంది. ఈనెల 17న బోనాలు, 18న రంగం నిర్వహించనున్నారు. కొవిడ్ తగ్గుముఖం పట్టడంతో రెండేళ్ల తర్వాత జాతర జరగనుండడంతో రెట్టింపు సంఖ్యలో భక్తులు రావచ్చని అంచనా వేస్తున్నారు. మంత్రి తలసాని పర్యవేక్షణలో బోనాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్దగ్గరుండి ఏర్పాట్లను పరశీలించారు. శుక్రవారం ఆయన కటుఉంబ సభ్యులతో కలసి బంగారు బోనం సమర్పించాలరు. సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి ముందస్తు బోనాల్లో భాగంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారికి ఒడిబియ్యం, సాక సమర్పించారు. స్టెప్పులేసిన మంత్రి ఉజ్జయినీ మహంకాళి ఆలయానికి రెండుచోట్ల కొత్త ముఖద్వారాలను ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం మంత్రి తలసాని రూ. 58 లక్షల సొంత నిధులను వెచ్చించారు. ఈ ముఖ ద్వారాల ప్రారంభోత్సవం శుక్రవారం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారి ఆటపాటలకు తనదైన శైలిలో మంత్రి స్టెప్పులేశారు.ట్రాఫిక్ మళ్లింపు బోనాల జాతరను పురస్కరించకొని సికింద్రాబాద్లో ఈనెల 17వ తేదీ తెల్లవారు జామున 4 గంటల నుంచి 18వ తేదీ రాత్రి జాతర ముగిసే వరకు ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు.

## మరోమారు సిఎం కెసిఆర్తో తమిళ సై

➢నేడు భద్రాచలంలో పర్యటనకు రానున్న గవర్నర్

➢ఏరియల్ సర్వే చేపట్టనున్న సిఎం కెసిఆర్



**హైరదాబాద్, జూలై 16 (సమ సమాజం):** తెలంగాణలో భారీ వర్షాలు కురియడంతో పలు జిల్లాల్లో వరద ధాటికి భారీగా పంట నష్టం, ఆస్తి నష్టం కలిగింది. లోతట్టు ప్రాంతాలు జలమమం అయ్యాయి. ఇక, గోదావరి రికార్డు స్థాయి నీటి ప్రవాహంతో ప్రవహిస్తుండటంతో భద్రాచలం నీట ముగినింది. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్ ఆదివారం ఏరియల్ స్వరే చేపట్టనున్నారు. ఈ సందర్భంగా వరద ముంపు ప్రాంతాలను సీఎం కేసీఆర్ పరిశీలించనున్నారు. ఇదిలా ఉండగా.. ఆదివారం తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ భద్రాచలానికి వెళ్లనున్నారు. వరదల నేపథ్యంలో ముంపు ప్రాంతాలను పరశీలించనున్నారు. శనివారం రాత్రి సికింద్రాబాద్ నుంచి రైలులో గవర్నర్ తమిళిసై.. భద్రాచలానికి వెళ్లనున్నారు. ఆదివారం ఉదయానికి భద్రాచలం చేరుకోనున్నారు. గోదారమ్మ మహోగ్ర స్వరూపంతో.. భద్రాద్రి వణికిపోతోంది. వరదలతో అతలాకుతలమవుతోన్న జిల్లాలో రేపు గవర్నర్ తమిళిసైతో పాటు సీఎం కేసీఆర్ వేర్వేరుగా పర్యటించడం ఇప్పుడు

2వ



## శాంతించు గోదారమ్మ తల్లీ

శాంతి పూజలు చేసిన మంత్రి పువ్వాడ ○ క్రమంగా తగ్గుతున్న గోదావరి ఉధృతి

**భద్రాచలం, జూలై 16 (సమ సమాజం):** ఎగువ నుంచి భారీ వరద వస్తుండటంతో భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రూపం దాల్చింది. దీంతో రాములవారి పాదాల చెంత 70 అడుగుల ఎత్తులో ప్రవహిస్తున్నది. ఈ నేపథ్యంలో భద్రాచలంలో గోదావరి వరద తగ్గాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగ్రగోదావరి శాంతించాలని నది స్నానఘట్టాల వద్ద వేదపండితులు, అర్చకులు, ఆలయ అధికారులతో కలిసి గోదారమ్మకు హారతులు ఇచ్చారు. కాగా, భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం కొద్దిగా తగ్గింది. ఉదయం వరకు 71.20 అడుగులగా ఉన్న నీటిమట్టం ఉదయం 8 గంటలకు 90.70కు చేరింది. వరద ఉధృతి తగ్గడంతో ఎగువన ఉన్న ప్రాజెక్టుల గేట్లను అధికారులు మూసివేస్తున్నారు. దీంతో భద్రాచలానికి క్రమంగా నీటిప్రవాహం నెమ్మదిస్తున్నది. భద్రాచలంలో గోదావరికి వరద ఉధృతి కొనసాగుతోంది. అయితే శుక్రవారంతో పోలిస్తే.. గోదావరి వరద కాస్త తగ్గుతోంది. గంటగంటకూ వరద ఉధృతి తగ్గుతుండటంతో.. ప్రస్తుతం 71.90 అడుగులకు చేరింది. వరద బాధితుల కోసం జిల్లాకు 10 ఎన్డీఆర్ఎఫ్, 5 ఆర్మీ, సింగరేణి రెస్క్యూ టీమ్స్ ను తరలించారు. 95 ముంపు బాధిత గ్రామాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మొత్తం 77 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి 20 వేల 922

2వ

## వరద భీవత్సంపై సిఎం కెసిఆర్ ఏరియల్ సర్వే

➢నేడు గోదావరి తీర ప్రాంతాల్లో హెలికాప్టర్ ద్వారా పరిశీలన

➢ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం

➢గోదావరివరద ప్రాంతాల్లో అత్యవసర సేవలకు ఆదేశాలు



**హైదరాబాద్, జూలై 16 (సమ సమాజం):** తెలంగాణను భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. గోదావరి పరివాహక ప్రాంతాలు జల దిగ్భందంలో చిక్కుకున్నాయి. వేలాది ఎకరాల పంట నీట మునిగిపోయింది. పెద్ద ఎత్తున ఆస్తి నష్టం సంభవించింది. గోదావరి పరీవాహక ప్రాంతంలో పోటెత్తిన వరదల నేపథ్యంలో ఏరియల్ సర్వే చేపట్టాలని సీఎం కేసీఆర్ నిర్వహించారు. ఈ మేరకు సీఎంఓ ఓ ప్రకటన విడుదల చేసింది. ఆదివారం ఉదయం ఏరియల్ సర్వే చేపట్టనున్నారని వెల్లడించింది. కడెం నుంచి భద్రాచలం వరకున్న గోదావరి పరీవాహక ప్రాంతాల్లో ఏరియల్ సర్వే కొనసాగుతుందని తెలిపింది. ఈ సర్వేలో సీఎంతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పాల్గొనున్నారని వెల్లడించింది. దీనికి సంబంధించి హెలికాప్టర్ రూటు సహా తదితర విధి విధానాలను అధికార యంత్రాంగం పర్యవేక్షించి రూట్ ను ఫైనల్ చేయనుంది. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని వైద్యశాఖ అధికారులను సీఎం కేసీఆర్ ఇప్పటికే ఆదేశించారు. సహాయక చర్యల్లో స్పీడ్ పెంచాలని సూచించారు. గోదావరి వరద ముంపు ప్రాంతాల్లోని ఆసుపత్రులకు చెందిన డాక్టర్లు, ఉన్నతాధికారులతో వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సీఎం ఏరియల్ సర్వే చేపట్టనున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన కార్యాచరణపై వైద్యారోగ్య శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఇదిలా ఉంటే.. భద్రాచలంలో గోదావరికి వరద ఉధృతి కొనసాగుతోంది. అయితే శుక్రవారంతో పోలిస్తే.. గోదావరి వరద కాస్త

2వ

## వరద పరిస్థితులు ఎదుర్కోవడంలో విఫలం

- ప్రజలు కష్టాల్లో ఉంటే జాతీయ రాజకీయాలపై చర్చా
- 11 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది
- వెంటనే నివేదికలు తయారు చేసి కేంద్రానికి పంపాలి
- వరద సాయంగా కేంద్రం తక్షణం 2వేల కోట్లు అందించాలి
- న్యాయవాదులు కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నిలవాలి
- లీగల్సెల్ సమావేశంలో పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, జూలై 16 (సమ సమాజం):** వరద పరిస్థితులను ఎదుర్కోవడంలో ప్రభుత్వం విఫలమైందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు కష్టాల్లో ఉంటే..కేసీఆరే జాతీయ రాజకీయాలపై మంతనాలు జరుపుతున్నారని మండిపడ్డారు. వరద ముంపుతో కాళేశ్వరం అతలాకుతలం అయిందన్నారు. రీడిజైన్ పేరుతో కాళేశ్వరంలో భారీగా అవినీతి జరిగిందని ఆరోపించారు. నిర్మాణ లోపం వల్లే కాళేశ్వరం పంప్హౌస్లోకి నీరు పోతుందన్నారు. వరదల వల్ల 11 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని చెప్పారు. గోదావరిలో ఇసుక దోపిడీ జరగకుంటే..ఇంత వరద వచ్చేది కాదని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు పక్కదారిపట్టించేందుకే జాతీయ రాజకీయాలపై చర్చ జరుగుతుందన్నారు. వరద నష్టంపై తక్షణమే ప్రభుత్వం సమీక్షించి..కేంద్రానికి పంపాలన్నారు. కేంద్రం జాతీయ విపత్తుగా ప్రకటించి రూ.2 వేల కోట్లు సాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇకపోతే కాంగ్రెస్ పార్టీ లీగల్ టీం పటిష్టంగా ఉండాలని, ప్రతి కోర్టు పరిధిలోనూ

2వ

## పార్లమెంటులో పదాల నిషేధంపై కెటీఆర్ ఆగ్రహం

వారిది నియంతృత్వ ధోరణి అంటూ విమర్శలు



**హైదరాబాద్, జూలై 16 (సమ సమాజం):** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ మరోసారి విరుచుకుపడ్డారు. మొన్నటివరకూ ప్రజల వేషధారణ, భాషలపై నియంతృత్వ ధోరణి ప్రదర్శించిన బీజేపీ సర్కారు.. నిన్నటికి నిన్న పార్లమెంట్లో వాడకూడదంటూ కొన్ని పదాలను నిషేధిత జాబితాలో చేర్చుతూ ఉత్తర్వులు జారీ చేసిన

2వ

## ప్రభుత్వ ఆస్పత్రుల బలోపేతం

○డయాగ్నస్టిక్ సెంటర్లతో మారుతున్న వైనం

○నిమ్స్లో మాస్టర్ హెల్త్ చెకప్ స్కీమ్





**హైదరాబాద్, జూలై 16 (సమ సమాజం):** ప్రభుత్వ ఆస్పత్రులను బలోపతేం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు ముందు కేసింది. ఇప్పటికే అన్ని పరీక్షలను ఆస్పత్రుల్లో అందుబాటులోకి తీసుకుని వచ్చింది. ఈ క్రమంలో కార్పొరేట్ దవాఖానలకే పరిమితమైన మాస్టర్ హెల్త్ చెకప్ సదుపాయం ప్రస్తుతం ప్రభుత్వ రంగంలోని నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్)లో కూడా అందుబాటులోకి వచ్చింది. కార్పొరేట్ దవాఖానల కంటే తక్కువ ధరలకే నిమ్స్లో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నిమ్స్లో 2019లోనే ప్రత్యేకంగా ఇంటిగ్రేటెడ్ వెల్నెస్ సెంటర్ను ఏర్పాటు చేసింది. ఈ సెంటర్లో 12 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. మాస్టర్ హెల్త్ చెకప్తో పాటు ఆయా వ్యాధులు, ప్రధాన అవయవాలకు సంబంధించిన వైద్య పరీక్షలను సంబంధిత

## కోలుకుంటున్న బాసర విద్యార్థులు

ఘటనపై కొనసాగుతున్న విచారణ

**నిర్మల్, జూలై 16 (సమ సమాజం):** తీవ్ర అస్వస్థతకు గురైన బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ప్రస్తుతం కోలుకుంటున్నారు. శుక్రవారం ఫుడ్ పాయిజన్తో 100 మందికిపైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో విద్యార్థులు పడిపోయారు. క్యాంపస్ ఆసుపత్రిలో 60 మందికి చికిత్స అందింగా... నిజామాబాద్లోని ప్రైవేటు ఆసుపత్రిలో 17 మంది, నవీపేటలో 12 మందికి చికిత్స అందజేశారు. మరోవైపు ట్రిపుల్ ఐటీలో ఫుడ్ పాయిజన్ ఘటనపై సర్కార్ సీరియస్ అయ్యింది. సమగ్ర విచారణకు విద్యాశాఖ మంత్రి సబితా ఆదేశించారు. బాధిత విద్యార్థులను

2వ

## శ్రీరాంగసాగర్కు తగ్గిన వరద ఉధృతి

○గేట్లు మూసేసిన అధికారులు

○పలు మండలాల్లో తీవ్రంగా పంటలు నష్టం



2వ

**నిజామాబాద్, జూలై 16 (సమ సమాజం):** జిల్లాలోని శ్రీరాంసాగర్ కు వరద ఉధృతి తగ్గుముఖం పడుతోంది. ఇన్ ఫ్లో తగ్గడంతో అధికారులు గేట్లు మూసివేశారు. 9 గేట్ల ద్వారా దిగువకు 81,434 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఇన్ ఫ్లో 1,01,760 క్యూసెక్కులుగా ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా ప్రస్తుతం 1087.9 అడుగులుగా ఉంది. జూన్ 1 నుండి ప్రాజెక్టులోకి 139 టీఎంసీల వరద వచ్చిందని అధికారులు వెల్లడించారు. మరోవైపు.. నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టుకి కూడా వరద తగ్గుముఖం పడుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా ప్రస్తుతం 679.500 అడుగులుగా ఉంది. ఇన్ ఎ÷-లో 12354 క్యూసెక్కులు ఉంటే ఔట్ ఎ÷-లో 16815

## యూపిలో వారంపాటు స్వాతంత్ర్య దినోత్సవాలు

➢పోరాట యోధుల ప్రదేశాల్లో ప్రత్యేక కార్యక్రమాలు

➢ఖచ్చితంగా ప్రజలు, అధికారులు పాల్గోనేలా చర్యలు



2వ

**లక్నో, జూలై 16 (సమ సమాజం):** స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అవుతున్నందున

# సంపాదకీయం

## పార్లమెంట్ వేదికగా విభజన సమస్యలపై పోరాడాలి !

విభజన సమస్యలపై ఉమ్మడిగా పోరాడాలన్న సంకల్పం ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య కనిపించడం లేదు. నిజానికి చట్టబద్దంగా రావాల్సిన అనేక అంశాల విషయంలో కలసి పోరాడాన్న సన్నద్ధతను తెలుగు రాష్ట్రాల సిఎంలు ప్రకటించడం లేదు. కేంద్రం కూడా ఇరు రాష్ట్రాలపై బెదిరింపు ధోరణిలో వ్యవహరిస్తోంది. అలాగే ఎపి ప్రభుత్వం కేంద్రాన్ని పల్లెత్తు మాట కూడా అనడం లేదు. ఇక తెలంగాణ సిఎం కెసిఆర్ కేంద్రం పై యుద్ధం ప్రకటించినా లాభం లేకుండా పోతున్నది. విభజన అంశాలపై సిఎం జగన్‌తో కలసి గట్టిగా పోరా డాలన్న చొరవ చూపడం లేదు. పార్లమెంట్ సమావేశాలు జరుగబోతున్న క్రమంలో ఇరు రాష్ట్రాల సిఎంలు సమస్యలపై ఉమ్మడి అవగాహనకు రావాలి. ఎంపిలో చట్టసభల్లో ప్రభుత్వాన్ని కలసికట్టుగా నిలదీసేలా కార్యాచరణ సిద్దం చేసుకోవాలి. ముందుగా విభజన సమస్యలను గుర్తించి వాటిని పార్లమెంట్ ఉభయసభ్లో నిలదీయాలి. కేంద్రం సమస్యలను పరిష్కరించడం లేదన్న విషయాన్ని దేశం దృష్టికి తీసుకుని రావాలి. సమస్యలను గట్టిగా నిలదీయలేకపోవడంతో కేంద్రం కూడా ఉదాసీనంగా ఉంటోంది. రాష్ట్రాలను ఉద్దరించా మన్న ధోరణిలో ఉంది. ఈ క్రమంలో కేంద్రం చూసీచూడనట్టుగా వ్యవహరిస్తోంది. అంతేకాకుండా చట్టబద్దం గా రావాల్సిన నిధులను కూడా ఉదారంగా ఇచ్చినట్లుగా ప్రకటించుకుంటోంది. ఇటీవల హైదరాబాద్ సభలో ప్రధాని మోడీ చెప్పిన లెక్కలపై కెసిఆర్ సర్కార్ కసరత్తు చేసి,నిజాలు బయట పెట్టాలి. అలాగే నిధుల విషయంలో నిక్కచ్చిగా ఉండాలి. కేంద్ర పథకాల నుంచి వచ్చిన డబ్బుల పైనా జవాబుదారీతనం చూపాలి. కేంద్రం ఏయే పథకాల కిద ఎంతెంత డబ్బులు ఇచ్చాయో తెలుగు రాష్ట్రాల సిఎంలు ప్రకటించాలి. కానీ ఆ నిధులను ఇతర పథకాలకు మళ్లించడం ద్వారా వీరు కూడా దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారు. ఇలాంటి చర్యల వల్లనే కేంద్రాన్ని నిలదీయలేక పోతున్నారు. కెసిఆర్ సర్కార్ అంతో ఇంతో కేంద్రాన్ని నిలదీస్తున్నా జగన్ మాత్రం అస్సలు నిలదీయడం లేదు. ఈ క్రమంలో విభజన సమస్యల విషయంలో ఉమ్మడి పోరాటా నికి సిద్దంకావాలి. ముఖ్యంగా జగన్ సర్కార్ స్నేహపూర్వక వాతావరణంలో అయినా కేంద్రంతో పోరాడాలి. అలాగే ఆర్థికరంగం దివాళా తీస్తున్నా నగదు బదిలీ పథకాలను ఎంతమాత్రం కొనసాగించడం సరికాదు. ఏపీ విభజన చట్టంలో ఇచ్చిన వెనుకబడ్డ ప్రాంతాల ప్రత్యేక ప్యాకేజీ, ఏపీ ఆర్థిక లోటు భర్తీ గురించి జగన్మోహన్ రెడ్డి ఎక్కడా ప్రస్తావించడం లేదు. ఆంధ్రుల హక్కుగా నిర్మాణం జరిగిన విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలిపి వేతకు కూడా జగన్ ప్రభుత్వం కేంద్రాన్ని నిలదీయలేకపోతోంది. విశాఖ ఉక్కు కార్మికులకు భరోసా ఇవ్వలేక పోతోంది. ఫలితంగా కార్మికులు ఆందోళన మార్గం వీడడంలేదు. విశాఖ ఉద్యమాన్ని రాజకీయ కోణంలో ఆడుకోవడం తప్ప కార్మికుల డిమాండ్లకు పరిష్కారం చూపే సత్తా కూడా కానరావడం లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు. ఎన్నడూ జరగనన్ని నేరాలు, ఘోరాల సంఘటనలు గత మూడేళ్లలో అనేకం జరిగాయి. కఠినచర్యలు తీసుకోక పోవడంపై దోషుల్లో మార్పు కానరావడం లేదు. ప్రత్యేక హోదాను గత ప్రభుత్వం కేంద్రానికి తాకట్టు పెట్టిందని, పోలవరం ప్రాజెక్టును లంచాల కోసం చంద్రబాబు చేపట్టారని, అమరావతి చంద్రబాబు బినామీలని ప్రచారం చేసిన జగన్.. వాటినుంచి బయటపడే మార్గం మాత్రం అనుసరించలేదు. రాష్ట్రంలో జరిగే ప్రతి అంశాన్నీ ప్రధాన ప్రతిపక్ష పార్టీకి ఆపాదిస్తూ, నిందలు వేస్తూ, ఏ ఒక్క సంఘటనకూ ప్రస్తుత ప్రభుత్వం బాధ్యత తీసుకోవటం లేదు. మూడేళ్ల పాలనా కాలంలో ముఖ్యమంత్రి కానీ, ఆయన మంత్రివర్గ సహచరులు కానీ మొత్తంగా ఎదురు దాడికే పాల్పడుతున్నారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రత్యేక హోదాను ఢిల్లీకి తాకట్టు పెట్టిందని, హోదా స్థానంలో ప్రత్యేక ప్యాకేజీ కొరకు కక్కుర్తి పడిందనీ పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. 25 మంది ఎంపీలను గెలిపిస్తే, ఢిల్లీ వెళ్లి కేంద్రం మెడలు వంచి హోదా తీసుకువస్తామని హామీ ఇచ్చారు. మూడేళ్లయినా మోదీ మెడలు వంచలేదు కదా..మోకరిల్లారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు. దీని నిర్మాణ బాధ్యత పూర్తిగా కేంద్రా నిదే. అలాంటి ప్రాజెక్టును చంద్రబాబు ప్రభుత్వం కేవలం లంచాల కోసం, అవినీతి కోసం తాను నిర్మాణం చేస్తానని చేపట్టారు. తన అనుయాయు లకు, అయిన వారికి ఇచ్చారని జగన్ ఎన్నికల ముందు ప్రజలను నమ్మించారు. పోలవరాన్ని ఏటీఎంగా, పేటీఎంగా వాడేసుకుంటున్నట్లు ప్రచారం చేశారు. అధికారం లోకి రాగానే పోలవరం రివర్స్ టెండర్ల పేరిట డ్రామా ఆడారు. పోలవరంలో అవినీతిని వెలికి తీయలేక పోయారు. పోలవరాన్ని కేంద్రానికి అప్పచెప్ప కుండా చంద్రబాబు ఇచ్చిన కాంట్రాక్టర్లకే పనులను కట్టబెట్టారు. అదిగో... ఇదిగో అన్న ప్రాజెక్టు పనులను నత్తనడకలా చేశారు. భారీ వర్షాలు కురిసి నీరు వృధాగా పోతున్నా మరో రెండేళ్లలోను పోలవరం పూర్తి అవుతుందన్న నమ్మకం లేకుండా చేశారు. గతంలో 77 శాతం పూర్తి చేసిన పోలవరం పనులను మూడేళ్ళ పాలనలో మరో పది శాతం కూడా పూర్తి చేయలేక పోయారు. దీనిపై కేంద్రాన్ని నిలదీసే పరిస్థితి లేకుండా అధికశాతం లెక్కలు వేసి కేంద్రం మొండికేసేలా చేశారు. ఇకపోతే రాజధానిగా అమరావతిని చంద్రబాబు కంటే ఎంతో మిన్నగా నిర్మిస్తామని చెప్పారు. రాజధానికి 30 వేల ఎకరాలు కావాలనీ అసెంబ్లీలోనే ప్రకటిం చారు. రాజధాని మార్పుపై తనపై వచ్చే అబద్దాలు, కారుకూతలని ప్రతిపక్ష హోదాలో జగన్ మోహన్ రెడ్డి అన్న మాటలు ప్రజల మరువలేదు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే రాజధానిపై మాట మార్చారు. రాజకీయాల్లో ప్రజాసేవచేయడంలో నిబద్దత ఉండాలి. కల్లబొల్లి ఇకబుర్లతో ప్రజలను నమ్మిం చడం సులువే. కానీ అభివృద్ధి చేయడానికి చిత్తశుద్ది కావాలి. ఇది ఇప్పుడు అవసరం. అందుకు తెలుగు వల్లభులు నిందలు వేయడం మాని ప్రజాసంక్షేమకార్యక్రమాలరు పెద్దపీట వేయాలి.అభివృద్ధి ఎజెండగా పనిచేయాలి. ఉమ్మడి పోరాటాలకు సిద్దం కావాలి.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# ప్రభుత్వ ఆస్పత్రుల బలోపేతం

(మొదటి పేజి తరువాయి) వైద్యుల కన్సల్టేషన్ సిఫారసు మేరకు నిర్వహిస్తున్నట్టు నిమ్స్ వెల్‌నెస్ సెంటర్ ఇన్‌చార్జి అనుగంటి సత్యాగౌడ్ వివరించారు. దీంతో హెల్త్‌చెకప్ చేయించుకొనేవారికి అన్ని సేవలు ఒకేచోట లభించడంతో పాటు సమయం ఆదా అవుతున్నది. మాస్టర్ హెల్త్ చెకప్‌లో భాగంగా 12 రకాల వైద్య పరీక్షలతో పాటు రూ.15 వేలతో పురుషులకు, రూ.16 వేలతో మహిళలకు హోల్‌బాడీ చెకప్ కూడా నిర్వహిస్తున్నారు. హెల్త్ చెకప్‌కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కూడా వస్తున్నట్టు సత్యాగౌడ్ తెలిపారు. సాధారణంగా 40 ఏండ్లు దాటిన వారు ఏడాదికి ఒకసారైనా వైద్యపరీక్షలు చేయించుకొంటే, రాబోయే వ్యాధులను ముందుగానే గుర్తించి జాగ్రత్త పడవచ్చునని, ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవచ్చునని వైద్యులు చెప్తుంటారు. ఈ వైద్య పరీక్షలను మాస్టర్ హెల్త్ చెకప్ అంటారు. కరోనా నేపథ్యంలో వీటికి డిమాండ్ పెరిగింది. నిమ్స్‌లోని ఇంటిగ్రేటెడ్ వెల్‌నెస్ సెంటర్ సేవలు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉంటాయి. హెల్త్‌చెకప్‌లన్నీ రెండు, మూడు గంటల్లోనే పూర్తవుతాయి. సింగిల్ విండో ద్వారా అన్నీ పరీక్షలు ఒకేచోట నిర్వహిస్తున్నాం. ముందుగా అపాయింట్‌మెంట్స్ తీసుకోవాల్సిన అవసరంగానీ, నిరీక్షించాల్సిన అవసరంగానీ ఉండదు. మాస్టర్ హెల్త్ చెకప్, ఇతర హెల్త్ చెకప్‌లు చేయించుకొన్నవారికి ఆయా వైద్యులతో కన్సల్టేషన్ కూడా ఉంటుంది. ఐఏఎస్, ఐపీఎస్‌లు, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నాం. వైద్య పరీక్షల తరువాత రోగులు ఇన్సూరెన్స్ కార్డులు, ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా నిమ్స్‌లోని అన్ని విభాగాల్లో చికిత్స పొందవచ్చు. దీంతో ఆస్పత్రులకు కూడా కొంత ఆదాయం సమకూరగలదని భావిస్తున్నారు.

## పార్లమెంటులో పదాల నిషేధంపై కెటిఆర్ ఆగ్రహం

(మొదటి పేజి తరువాయి) సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వులపై కేటీఆర్ మండిపడుతూ ఘాటుగా విమర్శలు గుప్పించారు. ఎన్‌పీఏ(నాన్ పర్ఫార్మింగ్ అసెట్) గవర్నమెంట్ పార్లమెంట్ లాంగ్వేజ్ ఇదే అని కేటీఆర్ కొన్నింటిని ఉదహరిస్తూ ట్వీట్ చేశారు. ఆందోళనకారులను ఆందోళన్ జీవి అని ప్రధాని పిలవడం వారి పార్లమెంట్ భాష అని కేటీఆర్ పేర్కొన్నారు. ఓ మంత్రి వ్యాఖ్యానించిన గోలిమారో సాలోం కో అనే వ్యాఖ్యం, 80-20 అని యూపీ సీఎం వ్యాఖ్యానించడం, మహాత్మాగాంధీని కించపరిచిన బీజేపీ ఎంపీ తీరు, ఆందోళన చేస్తున్న రైతులను అవమానపరుస్తూ.. వారిని టెర్రరిస్టులు అని సంబోధించడం.. వారి పార్లమెంట్ భాష అని కేటీఆర్ విమర్శిస్తూ ట్వీట్ చేశారు.ఈ నెల 18వ తేదీ నుంచి జరిగే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో లోక్ సభ, రాజ్యసభలో ఎంపీలు కొన్ని పదాలను వాడకూడదని లోక్ సభ సెక్రటేరియట్ ఒక బుక్‌లెట్‌ను ఇటీవలే విడుదల చేశారు. ఇకపై 'జుమ్లాజీవి', 'కొవిడ్ స్ప్రెడర్', 'స్నూప్‌గేట్', వంటి ఇంగ్లీష్ పదాలను పార్లమెంట్‌లో వాడటం నిషిద్ధం. దీంతోపాటు అవినీతి పరుడు, అసమర్థుడు, నాటకం, నటన, సిగ్గులేదు, ధోకేబాజ్ వంటి పదాలను అన్ పార్లమెంటరీ పదాలుగా గుర్తించింది. వాటిని ఉభయ సభల్లో సభ్యులు వాడటానికి వీలులేదు. వీటితో పాటు చంచా, చంచాగిరి, అసత్య, అహంకార్, గూన్స్, అప్‌మాన్, కాలా బజారీ, దలాల్, దాదాగిరీ, బేచారా, బాబ్‌కట్, లాలీపాప్, విశ్వాస్‌ఘాత్, బేహ్రీ సర్కారు, జుమ్లాజీవీ, శకుని, వంటి హిందీ పదాలు కూడా బుక్‌లెట్‌లో చోటు చేసుకున్నాయి.

# మరోమారు సిఎం కెసిఆర్‌తో తమిళ సై

(మొదటి పేజి తరువాయి) చర్చనీయాంశంగా మారింది. తమిళిసై.. భద్రాచలంలోని వరద బాధితులను కలుసుకోనుండగా.. సీఎం కేసీఆర్ గోదావరి ప్రభావిత ప్రాంతాలను ఏరియల్ సర్వే చేయనున్నారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్.. రేపు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించనున్నారు. వరద పరిస్థితులను పరిశీలించడంతో పాటు బాధితులను పరామర్శించనున్నారు. గోదావరి వరద కారణంగా జిల్లాలో ఉత్పన్నమైన పరిస్థితులను పరిశీలించడంతో పాటు వరద బాధితులతో గవర్నర్ మాట్లాడ నున్నారు. ఈరోజు.. ఢీల్లీలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఇచ్చే విందులకు గవర్నర్ హాజరుకావాల్సి ఉండగా.. భద్రాచలం పర్యటన నేపథ్యంలో ఆ ప్రయాణాన్ని రద్దు చేసుకున్నారు. మరోవైపు... గోదావరి పరివాహక ప్రాంతాలను ముఖ్యమంత్రి కేసీఆర్ రేపు ఉదయం ఏరియల్ సర్వే చేయనున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో చోటుచేసుకున్న ప్రకృతి విపత్తు, గోదావరి పరీవాహక ప్రాంతంలో పోటెత్తిన వరదలపై సమీక్షించనున్నారు. కడెం నుంచి భద్రాచలం వరకున్న గోదావరి పరీవాహక ప్రాంతంలో సీఎం ఏరియల్ సర్వే కొనసాగనుంది. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సోమేశ్? కుమార్ ఈ సర్వేలో పాల్గొననున్నారు. సీఎం చేపట్టే ఏరియల్ సర్వేకు సంబంధించిన హెలికాప్టర్ రూటుమ్యాప్ సహా తదితర విధి విధానాలను అధికార యంత్రాంగం పర్యవేక్షిస్తోంది.వరదల వల్ల అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాను సారం గోదావరి వరద ముంపు ప్రాంతాల్లోని దవాఖానాలకు చెందిన వైద్యులు, ఉన్నతాధికారులతో మంత్రి హరీశ్‌రావు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రేపు సీఎం పర్యటన నేపథ్యంలో ఇందుకు సంబంధించిన కార్యాచరణపై వైద్యారోగ్య శాఖ ఏర్పాట్లు చేస్తోంది.

# వరద బీభత్సంపై సిఎం కెసిఆర్ ఏరియల్ సర్వే

(మొదటి పేజి తరువాయి) తగ్గుతోంది. గంటగంటకూ వరద ఉధృతి తగ్గుతుండటంతో.. ప్రస్తుతం 71.90 అడుగులకు చేరింది. వరద బాధితుల కోసం జిల్లాకు 10 ఎన్డీఆర్ఎఫ్, 5 ఆర్మీ, సింగరేణి రెస్క్యూ టీమ్స్ ను తరలించారు. 95 ముంపు బాధిత గ్రామాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మొత్తం 77 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి 20 వేల 922 మందిని.. సెంటర్లకు తరలించారు. భద్రాచలం టౌన్ తో పాటు చుట్ట పక్కల ప్రాంతాలు, ముంపు ప్రాంతాలు ఇంకా వరద నీటిలోనే ఉన్నాయి. భద్రాచలం దగ్గర 30 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా గోదావరి నీటిమట్టం పెరిగిందని స్థానికులు తెలిపారు. వరద కొనసాగడంతో మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. మరోవైపు



ప్రజారోగ్య సంరక్షణలో భాగంగా, వరదల వల్ల అంటువ్యాధులు ప్రబలకుండా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గోదావరి వరద ముంపు ప్రాంతాల్లోని దవాఖానాలకు చెందిన డాక్టర్లు, ఉన్నతాధికారులతో వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు(ఊజీసతిబఠ సజీనీ) సమీక్షాసమావేశాన్ని నిర్వహించనున్నారు. ములుగు జిల్లాలో భారీ వర్షాల కారణంగా ఉగ్రరూపం దాల్చిన గోదావరి ప్రస్తుతం శాంతించింది. వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది. ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పుష్కర ఘాట్ దగ్గర 18.610 మీటర్ల నుంచి 17.500 మీటర్లకు వరద ప్రవాహం తగ్గింది. కాగా... మూడో ప్రమాద హెచ్చరిక ఇంకా కొనసాగుతోంది. వందలాది గ్రామాలు జలదిగ్బంధలోనే ఉన్నాయి. మరోవైపు ఈరోజు ఏటూరునాగారంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పర్యటించనున్నారు. అటు భూపాలపల్లి జిల్లాలో మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటిస్తున్నారు.

# వరద పరిస్థితులు ఎదుర్కోవడంలో విఫలం



(మొదటి పేజి తరువాయి) పార్టీ వ్యవస్థ ఏర్పాటు కావాలని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ తరపున పోరాటాలు చేసే సమయాల్లో వారికి న్యాయవాదులు అండగా ఉండాలని సూచించారు. నాయకులు ప్రభుత్వాలపై పోరాటాలు చేస్తున్నప్పుడు పాలకులు అక్రమ కేసులు పెట్టి వేధిస్తుంటారని, ఆ సమయాల్లో గట్టిగా ఎదుర్కోవాలని చెప్పారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయస్థానాల పరిధిలో ఉండే పదవులు ఇప్పుడు కష్టపడ్డ వాళ్లకు లభిస్తాయని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడితే పదవులు వాటంతటవే వస్తాయన్నారు. ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలపై కాంగ్రెస్ లీగల్ సెల్ గట్టిగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకూ చాలా కేసుల్లో కాంగ్రెస్ లీగల్ టీమ్ బాగా పని చేసిందని, ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో మరింత గట్టిగా పని చేయాలని రేవంత్ రెడ్డి కోరారు. కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ సమావేశం చైర్మన్ దామోదర్ రెడ్డి అధ్యక్షతన గాంధీభవన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ ఇన్ చార్జ్ మాణికం ఠాగూర్, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ, ఏఐసీసీ కార్యదర్శులు బోసు రాజు, చిన్నారెడ్డి హాజరయ్యారు.

# యూపిలో వారంపాటు స్వాతంత్ర్య దినోత్సవాలు



(మొదటి పేజి తరువాయి) ప్రతీ జిల్లాలో ఈ ఏడాది ప్రత్యేక కార్యక్రమంగా ఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించనున్నట్టు యూపి ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది. రాష్ట్రంలో పంద్రాగస్టును పురస్కరించుకొని వారోత్సవాలు నిర్వహించనున్నారు. తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని బీజేపీ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది జరగబోయే ఆగస్టు 15న విద్యాసంస్థలకు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవును రద్దు చేస్తూ సీఎం యోగి ఆదిత్యనాథ్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఈ ఏడాదికి 75 సంవత్సరాలు పూర్తి కానుంది. కాగా, వారోత్సవాల్లో ప్రతీరోజు ఒక్కో కార్యక్రమం నిర్వహించనున్నట్టు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో యూపీలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా స్వాతంత్ర్య పోరాట యోధులకు సంబంధించిన ప్రదేశాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఇందులో భాగంగానే అన్ని విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు రద్దు చేస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. అలాగే, ఎన్‌సీసీ, స్కౌట్ విద్యార్థులతో పాటు స్వచ్ఛంద సంస్థలను, వ్యాపార సంస్థలను కూడా ఇందులో పాల్గొనేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపడతామని, దీనిని జాతీయ ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దాలన్నారు. ఇకపోతే ఇప్పటికే యూపిలో అనేక నిర్ణయాలు తీసుకున్నారు. హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నప్పుడల్లా అక్కడ బుల్‌డోజర్లు రంగంలోకి దిగుతున్నాయి. పోలీసులకన్నా ముందు అవి రోడ్లమీదికొస్తున్నాయి. ఇతర రాష్ట్రాల్లోని బీజేపీ ప్రభుత్వాలు సైతం ఈ విషయంలో యూపీని ఆదర్శంగా తీసుకుంటున్న దాఖలాలు కనిపిస్తున్నాయి. తమ డిమాండ్లు న్యాయమైనవనీ, వాటిని ప్రభుత్వం బేఖాతరు చేస్తున్నదనీ భావించి నప్పుడు ప్రజలు ఉద్యమిస్తున్నారు. అయితే ఈ పేరుతో కావాలనే ఆస్తుల విధ్వంసం జరుగుతోంది. కానీ హింసకు, విధ్వంసానికి దిగడం క్షమార్హం కాని నేరం. ఇలాంటి చర్యలవల్ల అంతిమంగా తామే నష్టపోతామని ఆందోళనకారులు తెలుసుకోవాలి. సమాజంలో అశాంతి సృష్టించాలనీ, అలజడులు రేపాలనీ కుట్రలు పన్నే అసాంఘిక శక్తుల ఆట కట్టిస్తామని ప్రభుత్వాలంటే అభ్యంతరపెట్టేవారు ఉండరు. నిందితులుగా ముద్రపడినవారి ఇంటి నిర్మాణాలు స్థానిక మున్సిపల్ సిబ్బందికో, జిల్లా అధికార యంత్రాంగానికో హఠాత్తుగా చట్టవిరుద్ధమైనవిగా కనబడతాయి. నోటీసిచ్చి 24 గంటలు గడవకుండానే, వారికి సంజాయిషీ ఇచ్చే వ్యవధి ఇవ్వకుండానే ఇళ్లను బుల్‌డోజర్‌తో కూల్చేస్తారు. బుల్‌డోజర్‌లు ఉపయోగించి ఇళ్లు దుకాణాలు నేలమట్టం చేసే పోకడలను సవాల్ చేస్తూ ఇప్పటికే సుప్రీంకోర్టులోనూ, అలహాబాద్, మధ్యప్రదేశ్ హైకోర్టుల్లోనూ వ్యాజ్యాలు దాఖలయ్యాయి. అయితే అసాంఘిక శక్తుల అణచివేతను ప్రజలుకూడా స్వాగతించడం విశేషం.

# శాంతించు గోదారమ్మ తల్లీ



(మొదటి పేజి తరువాయి) మందిని.. సెంటర్లకు తరలించారు. భద్రాచలం టౌన్ తో పాటు చుట్ట పక్కల ప్రాంతాలు, ముంపు ప్రాంతాలు ఇంకా వరద నీటిలోనే ఉన్నాయి. భద్రాచలం దగ్గర 30 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా గోదావరి నీటిమట్టం పెరిగిందని స్థానికులు తెలిపారు. వరద కంటిన్యూ అవుతుండడంతో మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అలర్ట్ గా ఉండాలని హెచ్చరించారు అధికారులు. భద్రాచలం నుంచి వెళ్లే అన్ని మార్గాలనూ గోదావరి చుట్టుముట్టింది. వరద ప్రభావంతో చర్ల, దుమ్ముగూడెం, అశ్వాపురం, బూర్గంపాడు, మణుగూరు, పినపాక మండలాల్లో వందకు పైగా గ్రామాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. భద్రాచలం, బూర్గంపాడు మండలాల మధ్యనున్న బ్రిడ్జ్ పై రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. పరిస్థితులు తీవ్రంగా ఉండడంతో ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పని చేయాలన్నారు. ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించాలన్నారు. లైఫ్ జాకెట్లతో పాటు ఇతర రక్షణ సామాగ్రిని భద్రాచలంకు అదనంగా తరలించాలన్నారు సీఎం కేసీఆర్.


## శ్రీరాంగసాగర్‌కు తగ్గిన వరద ఉధృతి

(మొదటి పేజి తరువాయి) క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టుకు సంబంధించి 16 గేట్లను అధికారులు తెరిచి నీటిని కిందకు వదిలారు. జూన్ 1 నుండి ఇప్పటివరకు 83 టీఎంసీల నీటిని దిగువ గోదావరిలోకి వదిలారు. 2006 తర్వాత వచ్చిన అతిపెద్ద వరదగా భావిస్తున్న గోదావరి ఉధృతి శుక్రవారం రాత్రి 70.7 అడుగులకు చేరుకుంది. మరో 0.3 అడుగు మేర పెరిగి , తగ్గుముఖం పడుతుందన్న సీడబ్ల్యూసీ ఆఫీసర్ల నివేదికతో మన్యం కుదుటపడింది. ఎగువన వాజేడు, వెంకటాపురం, మేడిగడ్డల వద్ద వరద తగ్గుముఖం పట్టడంతో ఆఫీసర్లు కూడా ఊపిరి పీల్చుకున్నారు. భద్రాచలం వద్ద గోదావరి కరకట్టను తాకుతూ ప్రవహిస్తుండడం, మట్టికట్ట ఇరవై ఏండ్ల కిందిది కావడంతో కలెక్టర్? కట్ట ప్రాంతాల్లో ఉండే వారిని స్వయంగా ఖాళీ చేయించారు. ఇకపోతే భారీ వర్షాలు, వరదలతో పంటలు నీట మునిగాయి. నిజామాబాద్ జిల్లాలో 59,342 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. వరి, సోయా, మొక్కజొన్న, పత్తి, కూరగాయలు నీటి పాలయ్యాయి. గోదావరి పరీవాహక ప్రాంతాల్లో తీవ్ర నష్టం వాటిల్లింది. రెంజల్, నవీపేట, నందిపేట మండలాల్లో పంట నష్టం జరిగింది. ఆర్మూర్, బాల్కొండ, మెండోరా మండలాల్లో తీవ్ర నష్టం వాటిల్లింది.

# ఎంతమంది రైతుల ఆదాయం రెట్టింపు అయ్యిందో ?

### కేంద్రం తీరుపై మండిపడ్డ మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, జూలై 16(సమ సమాజం):** రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేశామన్న కేంద్ర ప్రభుత్వ ప్రకటనపై ఐటీశాఖ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. ప్రధాని మోదీ లక్ష్యానికి అనుగుణంగా దేశంలోని ఎంతో మంది రైతుల ఆదాయం రెట్టింపైందని కేంద్ర వ్యవసాయ శాఖ తన అధికారిక ట్విటర్‌లో పోస్ట్ పెట్టింది. దీనిపై స్పందించిన మంత్రి కేటీఆర్.. కేంద్ర ప్రభుత్వం చెబుతున్నది నిజమైతే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను దేశ ప్రజల ముందు పెట్టాలని ప్రధానిని కేటీఆర్ డిమాండ్ చేశారు. మోదీ అధికారంలోకి వచ్చాక దేశ వ్యవసాయ రంగాభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం ఏ పథకాలు అమలు చేశారో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎన్ని లక్షల మంది రైతుల ఆదాయం రెట్టింపైందో వివరాలను బహిర్గతం



చేయాలని మంత్రి కోరారు. ఏ రాష్ట్రానికి చెందిన రైతులకు లాభాల పంట పండి ఆదాయం డబుల్ అయిందో చెప్పాలన్నారు. మరోవైపు రైతుల ఆదాయానికి సంబంధించి కేంద్ర వ్యవసాయ శాఖ పెట్టిన పోస్టర్లో ఉన్న రైతు ఓ మోడల్ అని నెటిజన్లు పేర్కొన్నారు.

## మరోమారు కరోనా బారినపడ్డ మంత్రి గంగుల

**హైదరాబాద్, జూలై 16(సమ సమాజం):** రాష్ట్ర బీసీ,పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ కరోనా బారినపడ్డారు. తేలికపాటి లక్షణాలు కనిపించడంతో పరీక్ష చేయించుకోగా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఆయన ఐసోలేషన్‌లో ఉన్నారు. తేలికపాటి లక్షణాలు ఉన్నాయని, అయినా తాను ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. ఇటీవల తనను కలిసిన వారంతా తప్పనిసరిగా కొవిడ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మంత్రి గంగుల కమలాకర్ కరోనా బారినపడడం ఇది రెండోసారి. ఇంతకు ముందు గతేడాది అక్టోబర్‌లో కొవిడ్ బారినపడ్డారు.

# కోలుకుంటున్న బాసర విద్యార్థులు

(మొదటి పేజి తరువాయి) ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ వెంకటరమణ పరామర్శించారు. మెస్ కాంట్రాక్టు సంస్థపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో ఫుడ్ పాయిజన్ పై అధికారుల విచారణ కొనసాగుతోంది. రెండు క్యాంటీన్లపై కేసు నమోదు చేసిన అధికారులు వాటి టెండర్లు రద్దు చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని ట్రిపుల్ ఐటీ సిబ్బంది తెలిపారు. 11 మంది విద్యార్థులకు నిజామాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. కాగా బాసర ట్రిపుల్ ఐటీలో ఫుడ్ పాయిజన్ జరిగింది. శుక్రవారం మధ్యాహ్నం ఇ 1, ఇ 2 మెస్ లో ÷-రెడ్ రైస్ తిన్న పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో వారిని హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు.ఇదిలాఉంటే ఫుడ్ పాయిజన్ విషయం బయటకు రాకుండా అధికారులు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. బాసర ట్రిపుల్ ఐటీ ఫుడ్ కాంట్రాక్టర్ ను మార్చాలని విద్యార్థులు కొంత కాలంగా డిమాండ్ చేస్తున్నారు. ఆహారం నాసిరకంగా ఉంటోందంటూ పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఈ ఘటనపై విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే సీతక్కకు తప్పిన ముప్పు

### పడవలో వస్తుండగా చెట్టుకు ఢీకొన్న పడవ



**ములుగు, జూలై 16(సమ సమాజం):** ములుగు ఎమ్మెల్యే సీతక్కకు ప్రమాదం తప్పింది. ఆమె ప్రయాణిస్తున్న పడవలో పెట్రోల్ అయిపోవడంతో వాగు మధ్యలో నిలిచిపోయింది. సీతక్క సురక్షితంగా ఒడ్డుకు చేరడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. మొత్తంగా ములుగు ఎమ్మెల్యే సీతక్కకు పెను ప్రమాదం తప్పింది. ముంపు ప్రాంతాల్లో నిత్యావసర వస్తువులు పంపిణీ చేసి తిరిగి వస్తుండగా సీతక్క ప్రయాణిస్తున్న పడవలో పెట్రోల్ అయిపోయింది. దీంతో పడవ వాగు మధ్యలో ఓ చెట్టును ఢీకొట్టి నిలిచిపోయింది. అనంతరం వాగు ఉధృతికి ఒడ్డుకు కొట్టుకువచ్చింది. ప్రమత్తమైన అధికారులు సీతక్కను పడవలో నుంచి క్షేమంగా ఒడ్డుకు చేర్చారు. సీతక్కతో పాటు పడవలో ఉన్న వారంతా సురక్షితంగా బయటపడినట్లు వెల్లడించారు. ఏటూరునాగారం మండలం ఎలిశెట్టిపెల్లి వాగులో ఈ ఘటన చోటుచేసుకుంది.

## రైతును రాజుగా గుర్తించినప్పుడే దేశం బాగుపడుతుంది

### తెలంగాణ ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ వెంటనే చేయాలి



**ఇబ్రహీంపట్నం, జూలై 16 (సమ సమాజం):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో వ్యవసాయ మార్కెట్ యార్డు యందు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జక్క రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సూచన మేరకు బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఇబ్రహీంపట్నం లో రైతు సంతక సేకరణ ఉద్యమాన్ని శనివారం రోజు రంగా రెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ప్రారంభం చేయటం జరిగింది. రైతులు కెసిఆర్ ప్రభుత్వం పైన ఆవేశంతో రగిలిపోతున్నారని ఈరోజు జిల్లా వ్యాప్తంగా ఐదు, ఆరు వేల రైతులు ఈ కార్యక్రమాల యందు పాల్గొన్నారని తెలిపారు .లక్షల రైతు సంతకాలంతో లక్ష రూపాయల రుణ మాఫీ చేసే దాకా బిజెపి కిసాన్ మోర్చా నిద్ర పోదు అని హెచ్చరించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీ ఒక లక్ష రూపాయల వ్యవసాయ రుణాన్ని వడ్డీతో సహా మాఫీ చేయాలని, తెలంగాణలో ప్రధాన మంత్రి పసల్ బీమా యోజన అమలు చేయాలని డిమాండ్లతో సంతక సేకరణ ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో ఒక ఉద్యమంలాగ సంతక సేకరణ జరిగింది. రైతుల నుండీ మంచి స్పందన వచ్చిందని రాష్ట్ర కిసాన్ మోర్చ్ ప్రధాన కార్యదర్శి మర్పలి ఆంజయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్పల్లి అంజయ్య రాష్ట్ర నాయకులు ముత్యాల భాస్కర్, అసెంబ్లీ కన్వీనర్ నాయిని సత్యనారాయణ,విఠల్ రెడ్డి, బూడిద నర్సింహారెడ్డి, తాళ్ల వెంకటేష్ ,బండి మహేష్, సూరం పల్లి కాళీ దాస్, దండే శ్రీశైలం గణేష్ ,శేఖర్ రెడ్డి అశోక్ శ్రీశైలం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం విజయవంతానికి సమన్వయంతో కృషి చేద్దాం

### సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, జూలై 16 (సమ సమాజం):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో చెట్లను విడివిడిగా పెంచడంతో వర్షాలు సమృద్ధిగా ఇస్తున్నాయని ఎనిమిదో విడత హరితహారం విజయవంతానికి సమన్వయంతో పనిచేశారని ఎమ్మెల్యే కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. హరితహారం ఏర్పాటు పరిచి అటవీ మున్సిపల్ పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల, అధికారులతో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. గత ఏడు విడతలుగా నాటిన మొక్కల్లో అధిక అధిక శాతం చెట్లు ఎదిగాయని దీనికి ప్రజా ప్రతినిధులు అధికారులు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. విచ్చలవిడిగా గతంలో చెట్లను నరికి వేయడంతో తెలంగాణ వ్యక్తంగా 23% మాత్రమే అటవీ సంపద మిగలగా హరితహారం కార్యక్రమంలో నేడు అది 29% శాతానికి చేరుతుందని తెలిపారు. మొక్కుబడిగా మొక్కలను నాటి వదిలేయకుండా ప్రతి మొక్కను రక్షించుకునే విధంగా పంచాయతీరాజ్ మున్సిపల్ చట్టాలలో పొందుపరిచి అమలు చేస్తున్నారని అన్నారు. మొక్కలకు నీటిని అందించడానికి గ్రామాలకు మున్సిపాలిటీ ట్యాంకర్లు వాటర్ ట్యాంకర్లు ఇవ్వడంతో వాటి పెరుగుదలపై మరింత శ్రద్ధ పడిందన్నారు. చిత్త శుద్ధితో పనిచేస్తే వచ్చే విజయానికి తెలంగాణ హరితహారం కార్యక్రమం చక్కటి ఉదాహరణగా నిలిచిందని కొనియాడారు. వర్షాలు విస్తారంగా కురుస్తునందున ఇప్పటి నుండే లక్ష్యం నిర్దేశించుకుని గుంతలు తీసి పెద్ద మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఐటీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఈనెల 23న ఆగపల్లి జాపాల మధ్యన లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఫారెస్ట్ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఆంజనేయ రెడ్డి, యూసుఫ్, జ్యోతి, అమరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఎంపీడీవో మమతా భాయ్, విజయలక్ష్మి, ఎంపీఓ తేజ్ సింగ్, ఉపాధి హామీ లింగయ్య, వీరాంజనేయులు, ఎంపీఓ లక్ పతి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య




**ఇబ్రహీంపట్నం, జూలై 16 (సమ సమాజం):** రంగారెడ్డి జిల్లాలోని 21 మండలాల్లో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల 100 రోజుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని రోజువారి కూలీ 600 రూపాయలు, 200 పని దినాలు పెంచి కూలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధి హామీ తనిఖీ కేంద్ర బృందం డైరెక్టర్ వీరేంద్ర శర్మ , ద్వామ పిడి ప్రభాకర్ కి రంగారెడ్డి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు పెరుమండ్ల అంజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బుడ్డీరపు శ్రీనివాస్ , జిల్లా నాయకులు ఎం జంగయ్య కలిసి మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ, ఉపాధి కూలీలు డబ్బులు రాకపోవడంతో పెరుగుతున్న వంటగ్యాస్ మంచి నూనె నిత్యాసర వస్తువులు పెట్రోల్ డీజిల్ రేట్లు పెరగడంతో అలారంపు భారం పడి కనీస అవసరాలు తీరక అప్పులు పుట్టక పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని స్కూలు ప్రారంభించారు. పిల్లలకు బట్టలు పుస్తకాలు కొందామన్న డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రోజు కూలి 257 రూపాయలు నిర్ణయించిన ఎక్కడ కూడా రాలేదు. కాబట్టి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్ట ప్రకారం రోజుకూలి 600 రూపాయలు ఇవ్వాలని 100 రోజులు సరిపోవడంలేదని నలుగురు ఉన్నచోట 25 రోజుల పనిచేసి మిగతా రోజులు పస్తులు ఉండే పరిస్థితి నెలకొందని కనుక 200 రోజులు పని దినాలు పెంచాలని పనిముట్లు తొమ్మిది సంవత్సరాల క్రితం ఇచ్చారు .పనిముట్లు కొనడంతో అదనపు భారం కూలీల మీద పడుతుందని తమకు గడ్డపార, తట్ట, గొడ్డలి, పార ,కొడవలి ప్రతి కుటుంబానికి ఇవ్వాలని ఉపాధి పనిలో పూర్తిగా అవగాహన ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని తెలిపారు.

## ఉద్దవ్ నిర్ణయాలకు షిండే గ్రీన్ సిగ్నల్

**ముంబై, జూలై 16 (సమ సమాజం):** మహారాష్ట్ర లోని ఔరంగాబాద్‌ను శంభాజీనగర్‌గా, ఉస్మానాబాద్‌ను ధరాశివ్‌గా మారుస్తున్నట్లుగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ప్రకటించారు. నవీ ముంబై విమానాశ్రయానికి లోకసభ మాజీ ఎంపీ డిబి పాటిల్ పేరు పెట్టనున్నట్లుగా తెలిపారు. అయితే ఈ నిర్ణయాన్ని గతంలోనే ఉద్ధవ్ థాక్రే ప్రభుత్వం తీసుకున్నప్పటికీ, అది చట్టవ్యతిరేకమని అందుకే తాజాగా ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు. కాగా జూన్ 29న తన చివరి క్యాబినెట్ సమావేశంలో మహా వికాస్ అఘాడి ప్రభుత్వం ఔరంగాబాద్‌ను శంభాజీనగర్‌గా మరియు ఉస్మానాబాద్‌ను ధరాశివ్‌గా మారుస్తూ నిర్ణయం తీసుకుంది.

## 18 నుంచి ఎంసెట్ ఇంజినీరింగ్ పరీక్షలు యధాతథం

### స్పష్టం చేసిన ఎంసెట్ కన్వీనర్

**హైదరాబాద్, జూలై 16(సమ సమాజం):** ఈ నెల 18 నుంచి టీఎస్ ఎంసెట్ ఇంజినీరింగ్ పరీక్షలు యధాతథంగా జరుగుతాయని ఎంసెట్ కన్వీనర్ స్పష్టం చేశారు. 18, 19, 20 తేదీల్లో రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఉదయం సెషన్ 9 గంటలకు, మధ్యాహ్నం సెషన్ 3 గంటలకు ప్రారంభం కానుంది. ఇంజినీరింగ్ ఎంట్రెన్స్‌కు 1,72,241 మంది హాజరు కానున్నట్లు తెలిపారు. ఇందుకోసం తెలంగాణలో 89, ఏపీలో 19 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని కన్వీనర్ పేర్కొన్నారు. ప్రతి సెషన్‌లో దాదాపు 29 వేల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు స్పష్టం చేశారు. భారీ వర్షాలు, వరదల కారణంగా ఈ నెల 14, 15 తేదీల్లో జరగాల్సిన ఎంసెట్ అగ్రికల్చర్, మెడికల్ పరీక్షలను వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

## యూపిలో డబుల్ ఇంజిన్‌తో అభివృద్ధి పరుగులు

తాయిలాల సంస్కృతి దేశాభివృద్ధికి అత్యంత ప్రమాదకరం

వర్తమాన సౌకర్యాలతో భవిష్యత్‌ను కూడా నిర్మిస్తున్నాం

బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించిన ప్రధాని మోడీ



**లక్నో, జూలై 16 (సమ సమాజం):** ఉచిత పథకాల హామీలు ఇచ్చి ఓట్లు సేకరించే సంస్కృతి దేశానికి చాలా ప్రమాదకరమని ప్రధాని మోడీ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం సౌకర్యాలు కల్పించడమే కాకుండా దేశ భవిష్యత్‌ను నిర్మిస్తోందని ఆయన అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో నిర్మించిన బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ వేను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి ప్రధాని మోడీ శనివారం ప్రారంభించారు. రూ.14,850 కోట్ల వ్యయంతో నిర్మించిన నిర్మించిన 296 కిలోమీటర్ల బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ వేఉత్తర్‌ప్రదేశ్‌లోని 7 జిల్లాలను కలుపుతుంది. నాలుగు లైన్ల ఎక్స్‌ప్రెస్ వేను 6 లైన్లకు విస్తరించారు. ఈ రహదారి ద్వారా చిత్రకూట్ నుంచి ఢిల్లీకి ఆరు గంటల్లోనే చేరుకోవచ్చు. ఈ సందర్భంగా జలౌన్ జిల్లా ఒరాయ్ మండలం కైతేరీ గ్రామంలో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోడీ ప్రసంగించారు. ఈ ఎక్స్‌ప్రెస్ వేతో చిత్రకూట్ నుండి ఢిల్లీకి ప్రయాణం దాదాపు 3 నుంచి 4 గంటలు తగ్గడమే కాకుండా పారిశ్రామికంగా బుందేల్‌ఖండ్ పరుగులు పెడుతుందని అన్నారు. యుపిలో యోగి ప్రనభుత్వంలో శాంతిభద్రతలు మెరుగుపడడమే కాకుండా.. వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు వెల్లడించారు. ఇదంతా డబుల్ ఇంజిన్ సర్కారుతోనే సాధ్యం అని మోడీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓట్ల కోసం తాయిలాలిచ్చే సంస్కృతి దేశాభివృద్ధికి చాలా ప్రమాదకరమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హెచ్చరించారు. తాయిలాల సంస్కృతి దేశాభివృద్ధికి అత్యంత ప్రమాదకరమని చెప్పారు. ప్రజలు, మరీ ముఖ్యంగా యువత తాయిలాల సంస్కృతి పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఉత్తర ప్రదేశ్‌లో రహదారుల అనుసంధానం లేకపోవడానికి కారణం గత ప్రభుత్వాలేనని చెప్పారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఒకే పార్టీ ప్రభుత్వాలు ఉన్నాయని, ఇవి డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలని అన్నారు. అనుసంధానం వేగంగా అభివృద్ధి చెందుతుండటంతో రాష్ట్రం గొప్పగా పరివర్తన చెందుతోందన్నారు. బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్‌వే వల్ల చిత్రకూట్-ఢిల్లీ మధ్య ప్రయాణ దూరం తగ్గడంతో మూడు నుంచి నాలుగు గంటల సమయం ఆదా అవుతుందని తెలిపారు. అయితే ఈ ఎక్స్‌ప్రెస్‌వే వల్ల కలిగే ప్రయోజనాలు అంతకన్నా ఎక్కువ అని వివరించారు. ఎక్స్‌ప్రెస్‌వే కేవలం వాహనాల వేగాన్ని పెంచడం మాత్రమే కాకుండా యావత్తు బుందేల్‌ఖండ్‌లో పారిశ్రామిక అభివృద్ధి పుంజుకుంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలో ఉత్తర ప్రదేశ్ గొప్పగా పరివర్తన చెందుతోందన్నారు. శాంతిభద్రతల పరిస్థితి మెరుగుపడిందని, రహదారుల అనుసంధానం వేగంగా మెరుగుపడుతోందని చెప్పారు. గతంలో వీటి పరిస్థితి ఎలా ఉండేదో ఓసారి గుర్తు చేసుకోవాలని ప్రజలను కోరారు. ఉత్తర ప్రదేశ్‌లో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు. తాము కేవలం వర్తమానం కోసం నూతన సదుపాయాలను సృష్టించడం మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తును కూడా నిర్మిస్తున్నామని చెప్పారు.

# ప్రతి జిల్లాకో మెడికల్ కళాశాల

ఇక విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదు ▢ అసంక్రమిత వ్యాధుల స్క్రీన్ చేసిన ఏకైక రాష్ట్రం మనదే ▢ వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు




**హైదరాబాద్, జూలై 16 (సమ సమాజం):** ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ ఉండే ఏకైక రాష్ట్రం మన తెలంగాణ కాబోతున్నదని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఎంబీబీఎస్, పీజీ సీట్లను పెద్ద సంఖ్యలో పెంచుతున్నట్లు చెప్పారు. చైనా, ఉక్రెయిన్ వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే వైద్య విద్య చదివేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. దేశంలో పెద్ద మొత్తంలో అసంక్రమిత వ్యాధులు ఎన్‌సీడీ స్క్రీనింగ్ చేసిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. ఇప్పటివరకూ 1.34 కోట్ల మందికి స్క్రీనింగ్ పూర్తి చేసి, దాదాపు 6 లక్షల షుగర్ పేషెంట్లను గుర్తించామన్నారు. వారందరికీ చికిత్స అందిస్తామని పేర్కొన్నారు. బీపీ, షుగర్‌లాంటి అసంక్రమిత వ్యాధుల నివారణకు తెలంగాణ సర్కారు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఐడియా క్లినిక్స్ డాక్టర్ సుధాకర్‌రావు ఆధ్వర్యంలో సోమాజిగూడ పార్క్ హోటల్‌లో శనివారం నిర్వహించిన డయాబెటిక్, ఎండో క్రైనాలజి రీసెర్చ్ అప్డేట్ -2022 సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. ఇలాంటి సదస్సులద్వారా ఎన్నో అనేక కొత్త విషయాలు తెలుసుకునేందుకు, ఒకరి నుంచి మరొకరు అనుభవాలు పంచుకునేందుకు మంచి అవకాశముంటుందన్నారు. చికిత్సలో వస్తున్న నూతన మార్పులు, టెక్నాలజీలు తెలుసుకోవచ్చని మంత్రి హరీశ్‌రావు చెప్పారు. చికిత్సా విధానంలో రోజురోజుకూ అనేక మార్పులు వస్తున్నాయని, అనేక పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. ఆ ఫలితాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉంటే ప్రజలకు అధునాతనమైన వైద్య సేవలు అందించడం సాధ్యమవు తుందని తెలిపారు. మారిన జీవన శైలి, ఆహార అలవాట్లు, చెడు అలవాట్ల కారణంగా చిన్న వయస్సులోనే రోగాలు వస్తున్నాయని, బీపీ, షుగర్‌లాంటి అసంక్రమిత వ్యాధులు వస్తున్నాయన్నారు. దీన్ని నియంత్రించేలా సీఎం కేసీఆర్ ఇప్పటి వరకూ ఉన్న మూడంచెల అరోగ్య వ్యవస్థను ఐదంచెల వ్యవస్థగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ఐదు మెడికల్ కాలేజీలుంటే ఇప్పుడు ఆ సంఖ్యను 33 కి పెంచుకుంటున్నామని తెలిపారు. అసంక్రమిత వ్యాధులపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజలకు అవసరమైన మందులు అందిస్తున్నామని చెప్పారు. అవగాహన కల్పించడంతో పాటు ఎర్లీ స్క్రీనింగ్, ఎర్లీ ట్రీటింగ్ విధానాన్ని అనుసరిస్తున్నట్లు తెలిపారు. బీపీ, షుగర్ నియంత్రణ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని వెల్లడించారు. ప్రభుత్వమే పూర్తి ఉచితంగా మందుల కిట్స్ ఇస్తున్నదని చెప్పారు. ఏ మందులు ఎలా వేసుకోవాలో ఆ కిట్ లో స్పష్టంగా రాసి ఉంటుందని వివరించారు. మందులు ఇచ్చినా కొందరు అవగాహన లేక వాడడం లేదని, వారికి ఆశా కార్యకర్తలు కౌన్సిలింగ్ ఇచ్చి క్రమం తప్పకుండా మందులు వాడేలా చూస్తారన్నారు. 33 జిల్లాల్లో టీ డయాగ్నొస్టిక్స్ ద్వారా 57 రకాల పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని చెప్పారు. 259 బస్తీ దవాఖానల ద్వారా పట్టణాల్లో ప్రజలకు వైద్యం చేరువైందన్నారు. వీటి సంఖ్యను త్వరలో 390కి పెంచుతున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సబ్ సెంటర్లు ప్రాథమిక వైద్యాన్ని అందిస్తున్నాయన్నారు. ఇలా ప్రభుత్వం అనేక రకాలుగా ఎన్‌సీడీ వ్యాధులను గుర్తించి నియంత్రించే కార్యక్రమం అమలు చేస్తున్నదని తెలిపారు. ములుగు, సిరిసిల్లలో హెల్త్ ప్రొ÷ల్ పైలెట్ ప్రాజెక్టును ప్రభుత్వం ప్రారంభించిందని, త్వరలో రాష్ట్రమంతటా విస్తరించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం, నడకలాంటివి అలవాటు చేసుకోవాలని, బాడీ మాస్ ఇండెక్స్ పరిమితిలో ఉండేలా చూసుకోవాలన్నారు. అధిక బరువు తగ్గించుకోవాలని సూచించారు. ఏటా కొన్ని ప్రాథమిక పరీక్షలు చేయించుకోవాలని, మందులు వాడాలన్నారు. జబ్బులు వచ్చిన తర్వాత చికిత్స చేయడమే కాకుండా, రాకుండా ఉండేలా చేసే అవగాహన కార్యక్రమాలు, ఉచిత పరీక్షల నిర్వహణ క్యాంపులు ఏర్పాటు చేయాలని సదస్సు నిర్వాహకులను కోరారు.

# ఉర్దూ మన అందరి భాష

ఇది ముస్లింలదన్న భావన సరికాదు

ఏ భాష అయినా నేర్చుకునే హక్కుంది

మంత్రి కెటీఆర్ స్పష్టీకరణ



**హైదరాబాద్, జూలై 16 (సమ సమాజం):** ఉర్దూ ఒక మతం భాష కాదని, ఇది అందరి భాష అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ఉర్దూను ముస్లింల భాషగా చిత్రీకరించడం తగదన్నారు. తాతలు, మా తాతలు అందరూ ఉర్దూ భాష నేర్చుకున్నారు. ఉర్దూ మీడియంలోనే చదువుకున్నారు.. ఉర్దూలోనే రాసేవారు. ఉర్దూనే అనర్గళంగా మాట్లాడేవారు. వాస్తవం ఏంటంటే ఉర్దూ ఒక మతం భాష కాదు. కాకపోతే ఒక మతాన్ని టార్గెట్ చేసి.. కొందరు దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. దుండిగల్ పరిధిలోని బహదూర్‌పల్లిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. స్థానిక ఎమ్మెల్యే కోరిన విధంగా సీఎం కేసీఆర్‌తో మాట్లాడి ఇక్కడ ఉర్దూ మీడియం కాలేజీని మంజూరు చేయిస్తామని చెప్పారు. ఉర్దూ అంటే ఒక మతం భాష అని కొందరు మూర్ఖులు పిచ్చిగా మాట్లాడుతున్నారు. ఒక మతం భాషగా చిత్రీకరించేందుకు చిల్లర ప్రయత్నం చేస్తున్నారు. ఒక వైపు ప్రధాని మోదీ ఉర్దూను ప్రమోట్ చేసేందుకు నిధులు విడుదల చేస్తున్నారు. ఇక్కడున్న వారేమో మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతూ.. ఉర్దూను ముస్లింల భాషగా చిత్రీకరిస్తున్నారు. కొందరు సన్నాసులు చిల్లర ప్రయత్నం చేస్తున్నారు. భాషను నేర్చుకోవాలని ఆసక్తి ఉన్నవారు నేర్చుకోవాల్సిందే. ఈ ప్రభుత్వం మతాల ఆధారంగా, కులాల ఆధారంగా చిల్లర రాజకీయాలు చేసే ప్రభుత్వం కానే కాదు.. ఉర్దూ మీడియంలో కూడా కళాశాలలను మంజూరు చేయిస్తాం. ఉర్దూ, ఇంగ్లీష్, తెలుగు భాష వ్యత్యాసాలు తెలియవు. అందరూ అన్ని భాషలు నేర్చుకోవాలనే విషయం మాత్రమే తెలుసని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎవరు ఏ భాష నేర్చుకోవాలన్నా సంతోషమే అని, అందుకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని అన్నారు. ఇదిలావుంటే కార్యక్రమంలో మంత్రులు మల్లారెడ్డి,సబితా ఇంద్రారెడ్డిలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి రేవంత్ రెడ్డి పీసీసీ ప్రెసిడెంట్ అయ్యాక పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నాడని అన్నారు. పైసలు ఇచ్చి పీసీసీ పదవిని కొనుక్కున్నాడని ఆరోపించారు. పీసీసీ చీఫ్ అవ్వగానే సీఎం అయ్యినట్లు కలలుగంటున్నాడని ఎద్దేవా చేశారు. తాను ఎంపీగా గెలిచిన తర్వాత చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అనవసర ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమి లేదని విమర్శించారు. టీఆర్ఎస్ ది స్కీంల ప్రభుత్వమైతే.. కాంగ్రెస్, బీజేపీలవి స్కాంల ప్రభుత్వాలని అన్నారు. ప్రజాసంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన టీఆర్ఎస్ కే దక్కుతుందని మల్లారెడ్డి అన్నారు. రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి వంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టామన్నారు. టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ప్రతిరోజు ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రజలు టీఆర్ఎస్ ను మాత్రమే నమ్ముతున్నారని..రానున్న ఎన్నికల్లో కూడా తమ పార్టీ బంపర్ మెజార్టీతో గెలుస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఎంపీ అయి ఉండి కూడా రేవంత్ రెడ్డి ఏమి అభివృద్ధి చేయలేదన్నారు. ప్రజలకు కాంగ్రెస్, బీజేపీ చేసింది ఏమి లేదని విమర్శించారు. ప్రజలందరి మద్దతు టీఆర్ఎస్‌కే ఉందని మల్లారెడ్డి పేర్కొన్నారు.

## వరదలతో నష్టపోయిన పంటలపై నివేదిక


### అధికారులను ఆదేశించిన మంత్రి ఇంద్రకరణ్



**కుమ్రంభీం ఆసిఫాబాద్, జూలై 16 (సమ సమాజం):** భారీ వర్షాలు, వరదల కారణంగా జిల్లాలో జరిగిన నష్టంపై మండలాల వారీగా సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంత్రి వరదలపై అన్నిశాఖల అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. జిల్లా యంత్రాంగం చేపట్టిన సహాయక చర్యలు, ఆస్తి, పంట నష్టం, బాధితులకు అందుతున్న సహాయం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఎడతెరపి లేని వర్షాలకు పంటలు బాగా దెబ్బతిన్నాయని, మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో పంట నష్టంపై సమగ్ర సర్వే చేయాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. రైతు వారీగా వివరాలను సర్వేలో నమోదు చేయాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, నిత్యావసరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. స్థానిక అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సహాయక చర్యలను కొనసాగించాలన్నారు. సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్సీ దండె విఠల్, ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, ఆత్రం సక్కు, కలెక్టర్ రాహుల్ రాజ్, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.




# చలన చిత్రం



## కెజిఎఫ్-2కు మరో రికార్డు సొంతం




కరోనా థర్డ్ వేవ్ భయాన్ని దాటుకుని ప్యాన్ ఇండియా స్థాయిలో విడుదలైన చిత్రాల్లో 'కేజీయఫ్ చాప్టర్2' ఒకటి. యశ్ హీరోగా ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపించింది. కలెక్షన్ల పరంగా కేవలం హిందీలోనే రూ.430కోట్లు వసూలు చేయగా, ప్రపంచవ్యాప్తంగా రూ.1200 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. అలాగే ఓటీటీలోనూ రికార్డులు సృష్టిస్తోంది. ఈ ఏడాది తొలి ఆరు నెలల్లో విడుదలైన చిత్రాల్లో 'మోస్ట్ పాపులర్ ఇండియన్ ఫిల్మ్' కేటగిరీలో ఐఎండీబీ సంస్థ విడుదల చేసిన జాబితాలో 'కేజీఎఫ్2' చిత్రం 8.5 ఐఎండీబీ రెండో స్థానంలో నిలిచింది. తాజాగా ఈ చిత్రం మరో రికార్డు కైవసం చేసుకుంది. సినిమా రేటింగ్స్, రివ్యూస్ ఇచ్చే ఓర్మ్యాక్స్ పవర్ రేటింగ్స్‌లో 90శాతం స్కోరు సాధించిన తొలి చిత్రంగా 'కేజీయఫ్2' వరల్డ్ రికార్డు సృష్టించింది. దక్షిణాది భాషలు, హిందీతో కలిపి ఓర్మ్యాక్స్‌పవర్ రేటింగ్స్‌లో ఈ ఘనత సాధించడం విశేషమని, ఇది అరుదుగా దక్కే గౌరవమనీ సినీ విశ్లేషకులు చెబుతున్నారు. కేజీఎఫ్2' చిత్రంతో ప్యాన్ ఇండియా స్థాయిలో గుర్తుంపు తెచ్చుకున్న యశ్ (జజీబర)నుంచి కొత్త చిత్రానికి సంబంధించిన ప్రకటన ఇంకా రాలేదు. యశ్ నుంచి రాబోయే చిత్రం ఎలా ఉండబోతుందా అని ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు.

## ఆ ముగ్గురి దర్శకత్వంలో నటించాలనిఉంది

### మనసులో మాట బయటపెట్టిన మహానటి

వైవిధ్య భరిత పాత్రలను ఎంచుకుంటూ ప్రతి పాత్రకు తన నటనతో జీవం పోసి ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్న నటి కీర్తిసురేష్. 'నేనుశైలజ' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ బ్యూటి తెలుగు తనంతో కూడిన అభినయంతో ప్రేక్షకులను మాయ చేసింది. 'మహానటి' చిత్రంతో కీర్తి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. 'మహానటి' విజయంతో ఈమెకు అవకాశాలు క్యూ కట్టాయి. కీర్తి కూడా వచ్చిన ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేది. కానీ అక్కడే ఆమె పెద్ద పొరపాటు చేసింది. అవకాశాలు వస్తున్నాయి కదా అని కథల గురించి ఆలోచించకుండా సినిమాలను చేసింది. అవి కాస్త ఎ÷-లాప్‌లుగా నిలిచాయి. చాలా కాలం తర్వాత సాని కాదియం సర్కారు వారి పాటతో వరుసగా రెండు హిట్లను సాధించింది. తాజాగా కీర్తి ఓ ఇంటర్వ్యూలో భాగంగా తన ఇష్టాలని పంచుకుంది. కీర్తికి విజయ్ సేతుపతి నటనంటే చాలా ఇష్టమని తెలిపింది. కార్తీ, జయంరవి లాంటి నటులతో పనిచేయాలనుందని మనసులో మాటను బయటపెట్టింది. అంతేకాకుండా రాజమౌళి, మణిరత్నం, శంకర్ దర్శకత్వంలో నటించాలని ఉందని తెలిపింది. బరువుతగ్గడంపై స్పందించి.. మహానటి తర్వాత ఏడు నెలలు ఇంట్లోనే ఉన్నానని, ఆ సమయంలో కసరత్తులతో పాటు ఆహారపు కట్టుబాట్లు పాటించానని తెలిపింది. ఇక రెమ్యునరేషన్ తెలుగు, తమిళంలో ఒకే విధంగా తీసుకుంటున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం ఈమె మూడు సినిమాల్లో నటిస్తుంది. అందులో మారి సెల్వరాజ్ దర్శకత్వంలో 'మామన్నన్' సినిమా చేస్తుంది. ఈ చిత్రంలో ఫాహద్ ఫాజిల్ ప్రాధాన పాత్రలో నటిస్తున్నాడు. దీనితో పాటుగా తెలుగులో నానితో 'దసరా', చిరుతో 'భోళా శంకర్' సినిమాలో నటిస్తుంది.

## విదేశాల్లోనూ అభిమానం పంపాదించిన మేజర్



టాలీవుడ్ టాలెంటెడ్ హీరో అడవి శేష్ నటించిన బయోపిక్ 'మేజర్' గత నెల మొదటి వారంలో వచ్చి హిట్ సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న ఈ సినిమా రికార్డులను క్రియేట్ చేస్తోంది. 26/11 దాడులలో దేశం కోసం ప్రాణాలను పోగొట్టుకున్న మేజర్ ఉన్నికృష్ణన్ జీవితం ఆధారంగా ఈ మూవీని శశి కిరణ్ తిక్కా తెరకెక్కించారు. ఈ సినిమా థియేటర్స్ విడుదలైన సరిగ్గా నెల రోజులలో ప్రముఖ ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లో నుంచి స్ట్రీమింగ్ అవుతుండగా, ఈ చిత్రానికి నెటిజన్ల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ఏకంగా 14 దేశాలలో నెట్‌ఫ్లిక్స్ మూవీ ర్యాంకింగ్స్‌లో మేజర్ టాప్-10లో నిలవడం విశేషం. మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ పాత్రలో అడవి శేష్ పర్ఫార్మెన్స్.. యాక్షన్ సన్నివేశాలు, శశి కిరణ్ మేకింగ్ చిత్రాన్ని మరో స్థాయికి తీసుకెళ్లాయి. ముఖ్యంగా, తాజ్ హోటల్ నేపథ్యంలో ఉగ్రవాదులను ఎదుర్కొనే సన్నివేశాలు స్ఫూర్తి నింపేలా ప్రేక్షకులను బాగా అలరించాయి. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతున్న 'మేజర్' వివిధ దేశాల్లోని నెటిజన్లను ఎంతగానో అలరిస్తోంది. తెలుగు, హిందీ భాషలతో పాటు, ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో ఈ సినిమా అందుబాటులో ఉంది. దీంతో బహ్రెయిన్, బంగ్లాదేశ్, కువైట్, మలేషియా, మాల్దీవులు, ఒమన్, పాకిస్థాన్, ఖతార్, సింగపూర్, శ్రీలంక, యూఏఈ సహా 14దేశాల్లో నెట్‌ఫ్లిక్స్ ట్రెండింగ్స్ టాప్-10లో 'మేజర్' నిలిచింది. ఇక ఇండియా, మారిషస్, నైజీరియాలో టాప్-1లో ఈ సినిమా ఉన్నట్లు నెట్‌ఫ్లిక్స్ సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా తెలిపింది. కాగా, 'మేజర్' ట్రెండింగ్‌పై చిత్ర హీరో అడవి శేష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన 'నాకు చాలా ఆనందంగా ఉంది. సినిమాపై నెటిజన్లు చూపిస్తున్న ప్రేమకు రుణపడి ఉంటాను. నిజంగా మేము గర్వపడే సందర్భమిది. ఈ చిత్రం ఎప్పటికీ ప్రత్యేకమే' అని అన్నారు.

## జ్యాపి స్టూడియోను ప్రారంభించి అనిల్ రావిపూడి

'తెలుగు చిత్ర పరిశ్రమ ప్రస్తుతం క్లిష్ట పరిస్థితుల్ని ఎదుర్కొంటోంది.. కోవిడ్‌కి ముందు పరిస్థితుల కోసం అందరూ ఫైట్ చేస్తున్నారు. ఇలాంటి సమయంలో నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన 'జ్యాపి స్టూడియోస్' నిర్మిస్తున్న నాలుగు సినిమాలూ మంచి విజయాలు సాధించాలి' అని డైరెక్టర్ అనిల్ రావిపూడి అన్నారు. ప్రముఖ ఎంటర్‌టైన్మెంట్ వెబ్ పోర్టల్, ఆండ్రాయిడ్, ఐవోఎస్ యాప్ 'జ్యాపి' చిత్ర నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టింది. 'జ్యాపి' యాప్‌ని రూపొందించిన ఉదయ్ కోలా, విజయ్ శేఖర్ అన్నే, కృష్ణ గొర్రెపాటి స్థాపించిన 'జ్యాపి స్టూడియోస్' బ్యానర్‌ని దర్శకుడు అనిల్ రావిపూడి లాంచ్ చేశారు. 'జ్యాపి స్టూడియోస్' నిర్మాణంలో ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న తొలి చిత్రం 'జగమే మాయ' పోస్టర్‌ని నిర్మాత కేఎల్ దామోదర్ ప్రసాద్ రిలీజ్ చేశారు. ఆ సంస్థ నిర్మిస్తున్న రెండో చిత్రం 'పతంగ్' పోస్టర్‌ని దర్శకుడు అనుదీప్ విడుదల చేయగా, మూడో సినిమాలో రాజ్ తరుణ్ హీరోగా నటిస్తున్నారు. సుహాస్ ప్రధాన పాత్రలో రూపొందనున్న నాలుగో చిత్రం పోస్టర్‌ని ఫిలిం ఛాంబర్ ప్రెసిడెంట్ కొల్లి రామక్రిష్ణ లాంచ్ చేశారు. ఉదయ్ కోలా, విజయ్ శేఖర్ అన్నే, కృష్ణ గొర్రెపాటి మాట్లాడుతూ? 'ప్రస్తుతం నిర్మాణం అంటే ఒక సవాల్‌గా మారిన పరిస్థితి. అయితే ఈ పరిస్థితులు త్వరలోనే సర్దుకుంటాయని ఆశిస్తున్నాం' అన్నారు. నటీనటులు ధన్యా బాలకృష్ణ, రాజ్ తరుణ్, సుహాస్ తదితరులు పాల్గొన్నారు.




Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in